నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
16 ఫిబ్రవరి
2024
పేజీలు 10
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



మీ సేవలకు..
# సెల్యూట్
## వాలంటీర్లే నా సైన్యం

- పేదలకు సేవ చేసేది వాలంటీర్లే
- నా సైన్యం 2.60 లక్షల మంది వాలంటీర్లే
- మన సచివాలయ వ్యవస్థ తులసి మొక్క
- వాలంటీర్లు రేపు కాబోయే లీడర్లు
- యుద్ధానికి సిద్ధమా అని వాలంటీర్లను ప్రశ్నించిన సీఎం
- ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

వివరాలు 2 లో

16న గవర్నర్ చేతులమీదుగా..
## 150 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు 3లో..



జగ్గరపు గట్టు కేంద్రంగా..
## మైనింగ్ మాఫియా



గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళల్లో వందలాది లారీలతో అక్రమ గ్రావెల్ తరలింపు

రెడ్డిగూడెంలో కూడా మొదలుపెట్టిన అధికార పార్టీ నాయకుల గ్రావెల్ అక్రమాలు

3



## త్వరలో టీడీపీలోకి..
లావు శ్రీకృష్ణదేవరాయులు



22న టీడీపీలో చేరే అవకాశం

చంద్రబాబుతో భేటీ

వివరాలు 2లో...

పది పరీక్షలకు..
## మానసికంగా సిద్ధం చేయండి

ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



వివరాలు 2లో

## మనసున్న ముఖ్యమంత్రి జగనన్న

మాట ఇస్తే మిన్ను విరిగి మీద పడ్డా ఇచ్చిన హామీను నిలబెట్టుకున్నాడు

మంత్రి, జోగి రమేష్

650 పొదుపు సంఘాలకు చెందిన 6485 మంది అక్క చెల్లెమ్మలకు రూ.5 కోట్ల రూ.19 లక్షల నమూనా చెక్కు పంపిణీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జగనన్న మాట ఇస్తే, మిన్ను విరిగి మీద పడ్డా, ఇచ్చిన హామీను నూటికి నూరుపాళ్లు నిలబెట్టుకునే మనసున్న ముఖ్యమంత్రి ఆయనేనని 2

## తెనాలిలో వివాహిత దారుణ హత్య
2

# బకాయిల నివేదిక బహిర్గతం చేయండి



## మరోసారి సత్తా చూపటానికి ఉద్యోగులు సిద్ధం

## ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిల మొత్తంలో ఉద్యోగులకు, ప్రభుత్వానికి అపోహలు తలెత్త కుండా వివిధ రూపాల్లో తమకు రావలసిన బకాయిల మొత్తాన్ని ప్రభుత్వమే బహిరంగ నివేదిక ద్వారా ప్రకటించాలని డిమాండ్లను పరిష్కరించ కుంటే ఉద్యోగుల సత్తా చూపటానికి సిద్ధం గా వున్నారని ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరు తూ రాష్ట్ర జేఏసీ ప్రకటించిన నిరసన కార్యక్రమాలలో భాగంగా గురువారం నగరంలోని పంచాయితీ రాజ్ శాఖ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ ఇటీవల మంత్రుల బృందంతో జరిపిన చర్చల్లో కూడా ఉద్యోగ సంఘాలు చెబుతున్న మొత్తం, ప్రభుత్వం ప్రకటిస్తున్న అంకెలకు మధ్య రూ.4 వేల కోట్లు పైబడి తేడా వుందన్నారు. ఉద్యోగ సంఘాల లెక్క ప్రకారం రూ.25,500 కోట్లు రావాలని వివరించామన్నారు. కానీ ప్రభుత్వం రూ.20,500 కోట్లు మాత్రమే బకాయి ఉన్నామని పేర్కొనడంతో ఉద్యోగులలో కొత్త ఆందోళన మొదలైందన్నారు. తాము ప్రభుత్వం నుంచి కొత్తగా ఏమి కోరడం లేదన్నారు. తమ జీతాల నుంచి వివిధ రూపాల్లో మినహాయించి ప్రభు త్వంపై నమ్మకంతో తాము దాచుకున్న సొమ్ములను మాత్రమే ఇవ్వమని కోరు తున్నామన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యలను తెగేదాకా లాగ కుండా నిర్ణీత సమయంలో పరిష్కరించడం ఉభయులకు గౌరవప్రదంగా ఉం టుందన్నారు. ప్రభుత్వం తమ బకాయిల విషయంలో బహిరంగ నివేదిక ద్వారా తెలియపరిస్తే ప్రజల్లో ఉన్న అపోహాలు కూడా తొలగిపోతాయన్నారు. ప్రభుత్వం నుంచి మేము ఏదో కొత్తగా ఆశిస్తున్నామనే అపవాదు తమపై లేకుండా ప్రభుత్వం బహిరంగ నివేదికతో ముందుకు రావాలన్నారు. ఈనెల 27వ తేదీ వరకు తమ ఆందోళన వివిధ స్థాయిల్లో ఉంటుందన్నారు. 12వ పీ ఆర్ సి కమీషన్ నియమించినప్పటికీ నేటికీ ఏ మాత్రం ప్రగతి లేదు. సం ఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేక రించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించేందుకు చాలా గడువు కావాల్సి ఉంటుందన్నారు. 01.07.2023 నుండి 12వ పి ఆర్ సి అ మలు కావలసి ఉందన్నారు. కానీ ఇప్పటివరకు పిఆర్సి కమిషన్ పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రకటించకపోవడం విచారకరమన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా పెన్షనర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగు లు, రోజువారి జీతం పై ప్రభుత్వంలోని వివిధ శాఖలలో బాధ్యతలు నిర్వహి స్తున్న కార్మికులు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ తమ శాఖలో మూడు వేల బస్సుల కొరత ఉన్నప్పటికీ ప్రభుత్వం గడువు తీరిన బస్సు లను మరమ్మత్తులు చేసి నడిపించడం వల్ల ఉద్యోగులు వృత్తిపరంగా తీవ్రమైన ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. తమ శాఖల ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సాధించే వరకు జేఏసీ వెన్నంటే ఉంటామన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి జి. నారాయణరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రి టైర్మెంట్ తర్వాత సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు వైద్య సదుపా యం కూడా లభించడం లేదన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులకు చెల్లించాల్సిన తన వాటా చెల్లించకపోగా ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న సొమ్మును సైతం ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవడం బాధాకరమన్నారు. ఐటిఐ, డి ఎల్ టి ఉద్యోగుల సంఘం ప్రతినిధి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తమ శాఖలో ఉన్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశంలో జాప్యం చేయ కుండా సత్వరమే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎండి ఇక్బాల్, రాష్ట్ర జేఏసీ కార్యనిర్వహక కార్యదర్శి కె. జగదీష్, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం ప్రతి నిధి ఎ. సాంబశివరావు, నీటిపారుదల, జలవనరుల శాఖ జేఏసీ ప్రతినిధి వై. లంకేశ్వరరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఒ. సాయిరాం, రాష్ట్ర రహదారులు మరియు భవనముల శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు మంగేశ్వరరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. రాజబాబు, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల సంఘం ప్రతినిధి కె. రవీంద్రబాబు తదితరులతోపాటు ఏపీ జేఏసీ లో భాగంగా ఉన్న వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం నిద్రమత్తు వదలాలంటూ ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## 4వ ట్రాఫిక్ ఏసీపీగా ఎం.జానార్ధన్ బాధ్యతలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎం.జానార్ధన్, చీఫ్ ఆఫీసు, కంట్రోల్ రూమ్‌లో, డీఎస్పీగా పనిచేస్తూ సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా 4వ ట్రాఫిక్ లో ఏసీపీగా బదిలీ అయి భాధ్యతలు స్వీకరించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటాని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రత్యేక సంఖ్యలో విడుదల చేసిన స్లావియా స్టైల్ ఎడిషన్‌ను స్కోడా ఆటో ఇండియా



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రెండేళ్లలో లక్ష విక్రయాలను అధిగమించిన అనంతరం స్కోడా ఆటో ఇండియా అత్యధికంగా విక్రయమైన తన ఫైవ్-స్టార్ సేఫ్, క్రాష్-టెస్టెడ్ సెడాన్ స్లావియా స్టైల్ ఎడిషన్‌ను పరిచయం చేస్తోంది. ఉత్పత్తి గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ "స్లావియా స్టైల్ ఎడిషన్ మేము చాలా ప్రత్యేకమైన, ఇంకా అధిక విలువ కలిగిన ఉత్పత్తిని అందిస్తామనేందుకు మరో ఉదాహరణగా నిలుస్తుంది. ఇది చాలా పరిమిత సంఖ్యలో అందుబాటులోకి వస్తుండగా, మా వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేశాం. భారతదేశ వ్యాప్తంగా మా 200-ప్లస్ సేల్స్ టచ్‌పాయింట్‌లలో ఇది అందుబాటులో ఉంటుంది" అని పేర్కొన్నారు.

## అమెజాన్ ప్రొపెల్ స్టార్టప్ యాక్సిలరేటర్ సీజన్-3 విజేతలుగా మిరానా టాయ్స్, అవిమీ హెర్బల్, పెర్ఫోరా

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అమెజాన్ ఇండియా మిరానా టాయ్స్, అవిమీ హెర్బల్, పెర్ఫోరాని అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొపెల్ స్టార్ట్ అప్ యాక్సిలరేటర్ (ప్రొపెల్ యాక్సిలరేటర్) సీజన్-3 విజేతలుగా ప్రకటించింది. విజేతలు అమెజాన్ నుండి గ్రాంట్ గా లక్ష డాలర్లు పొందారు. మిరానా టాయ్స్, యాప్-నియంత్రిత ఆగ్మెంటెడ్ రియాలిటీ గేమ్‌ల ద్వారా డిజిటల్, ఫిజికల్ ప్లేని మిళితం చేస్తుంది. వినూత్నమైన స్మార్ట్ టాయ్‌ల శ్రేణిని అందిస్తుంది. అవిమీ హెర్బల్, 85 ఏళ్ల రాధా కృష్ణ చౌదరి, ఉరఫ్ నానాజీచే స్థాపించబడింది. ఇది ఆయుర్వేదంలో పాతుకుపోయిన హెయిర్ కేర్ సొల్యూషన్ బ్రాండ్, ఇది రోజువారీ జుట్టు సమస్యలకు సమర్థవంతమైన, శతాబ్దాల నాటి నివారణలను అందిస్తోంది.

### 16న గవర్నర్ చేతులమీదుగా..

## 150 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఆష్కరించేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 16న జగ్గయ్యపేటలో పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం జగ్గయ్యపేట విష్ణుప్రియ నగర్, తిరంగా పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గవర్నర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు తిరంగా పార్కుకు చేరుకొని అనంతరం రూ. 60 లక్షలతో ఏర్పాటుచేసిన 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రగారుబీ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గారు ప్రసంగించిన అనంతరం ముఖ్య అతిథి గౌరవ రాష్ట్ర గవర్నర్ ప్రసంగిస్తారని వివరించారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకటరామయ్య, దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సేవా క్రమశిక్షణను కలిగి ఉండాలి

### జార్జ్ ముల్లర్

**నందిగామ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని సిద్ధార్థ నగర్ లోని క్రీస్తు యేసు సంఘములో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నందిగామ మండల సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ మధు బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లాడుతూ నందిగామ మండల పరిధిలో ఎన్సిసి నిర్వహిం చుచున్న కార్యక్రమాలు అన్ని బాధ్యతాయుతంగా జరగాలని, ప్రతి పాస్టరు క్రమశిక్షణతో బైబిల్ చట్టాలకు రాజ్యాంగ సంబంధమైన చట్టాలకు లోబడి పరిచర్య చేయాలని సూచించారు. ఫిబ్రవరి నెల 19,20 తేదీలలో నందిగామ షాలేము ప్రార్ధనా మందిరంలో కపుల్స్ కాన్ఫరెన్స్, 21,22,23 జొన్నలగడ్డ గ్రా మంలో సువార్త సభలు, 27 బైబిల్ తరగతులు నిర్వహించనున్నట్లు తెలియ జేశారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కే హానోకు నందిగామ మండల అధ్యక్షులు జకరయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలివ కొండ, బి.వై.వి. ప్రసాద్, నాగేశ్వరరావు, శేఖర్ బాబు, రాజారావు, జగదీష్, రాబర్ట్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గరపు గట్టు కేంద్రంగా మైనింగ్ మాఫియా

### గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళల్లో వందలాది లారీలతో అక్రమ గ్రావెల్ తరలింపు

### రెడ్డిగూడెంలో కూడా మొదలుపెట్టిన అధికార పార్టీ నాయకుల గ్రావెల్ అక్రమాలు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జక్కంపూడి నుండి రెడ్డిగూడెం చేరుకున్న గ్రావెల్ మాఫీయా మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ కొత్తూరు తాడేపల్లి గ్రామాలలో అక్రమంగా వేలాది లారీలు ఇతర రాష్ట్రాలకు తరలించి కోట్లాది రూపాయాలు దండుకున్న అధికార పార్టీ నాయకులు తాజాగా రెడ్డిగూడెంలోని జగ్గరపు గట్టుపై కన్ను వేసి రాత్రివేళల్లో గుట్టు చప్పుడు కాకుండా సంఘటన మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో చోటు చేసుకుంది. దీంతో గ్రావెల్ మాఫీయా రెడ్డిగూడెం మండలంలో కూడా కన్ను వేయడంతో మండలంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రెడ్డిగూడెం ప్రాంతానికి ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న గట్టును సైతం ఈ ప్రాంత వాసులు కార్తీకమాసంలో వన సమారాధనలు కూడా ఈ గట్టు సమీపంలో చేసుకుంటూ ఉంటారు. అలాగే ఇక్కడ ఉన్న గట్టుపై ఉన్న సిలువకు ప్రార్ధనలు కూడా చేసుకుంటూ ఉంటారు. క్రైస్తవులు అంతేగా, అటువంటి గట్టును కూడా లేకుండా చేసేందుకు, మైనింగ్ మాఫీయా అధికార పార్టీకి చెందిన మంత్రి అండదండలతోనే ఈ అక్రమాలకు పాల్పడ్డారని పలువురు అభిప్రాయపడుతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం గత నాలుగు రోజుల నుంచి జగ్గరపు గుట్ట నుంచి జేసీబీలు పదుల సంఖ్యలో లారీలతో రాత్రివేళలో గుట్టు చప్పుడు కాకుండా గ్రావెల్‌ను జగ్గరపు గట్టు కొండను తొలిచి తరలిస్తున్నారు. దీంతో ఇక్కడున్న రైతుల సైతం దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి అనుచరులు ఈ మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుని అండదండలతో గ్రావెల్ తోలకాలు సాగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. సహజ వనరులను కొల్లగొట్టడం ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండటంతో గ్రామానికి సమీపంలో ఉన్న గట్టు తొలిచి వేస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న రెడ్డిగూడెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రావెల్‌తో ఉన్న రెండు లారీలను రెండు జేసీబీలను ఆదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత మైనింగ్ రెవెన్యూ పోలీస్‌శాఖ అధికారులు చర్యలు తీసుకొని అక్రమ గ్రావెల్ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.





## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 20 వేల రూపాయల విలువ గల మైక్ సెట్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, విద్యా సంస్థల అధినేత యర్రభర్ల శ్రీనివాసరావు అందచేశారు. గురువారం ఉన్నత పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో 20 వేల రూపాయల విలువ చేసే పోర్టబుల్ మైక్ సెట్, ఆట వస్తువులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ త్రినాథ్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఎన్.వి గోపాల్‌కు అందచేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ పెరగాలని, సోషల్ మీడియా వేదికలకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందని, పాఠశాల అభివృద్ధిలో తన వంతు తోర్పాటు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సిఐ, శ్రీనివాసరావును దుసాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకుటుంబం, పిడిలు అమ్ముల భాను, సనకా శ్రీకాంత్, ప్రకాష్, కోసూరు పూర్ణచంద్రరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కోలాహలంగా భక్తుల మొక్కుబడులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామ దేవత లంకమ్మ అమ్మవారికి గ్రామస్థులు కోలాహలంగా ఘట్టం బిందెల మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. శుభ ముహుర్తాలకు మాఘమాసం అనువైనది కావడంతో వివాహ ముహుర్తాలు ఎక్కువగా ఉండటంతో గురువారం భక్తుల తాకిడి దివిసీమకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామదేవత లంకమ్మ అమ్మవారికి ఎక్కువ అయ్యింది. వివాహ ముహుర్తానికి ముందు రోజు నూతన వధువు, వరుడులు ఘట్టం బిందెల మ్రొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాహితిగా వస్తుంది. అందులో భాగంగా భక్తులు తలపై ఘట్టం బిందె, మెడలో గారెల దండ, రంగులు చల్లుకుంటూ డప్పు కోలాటాలు, తీన్‌మార్ డప్పులతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రూ.30 లక్షల పనులకు శంకుస్థాపనలు



**కృత్తివెన్ను ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చేపట్టారు. గురువారం పంచాయతీ పరిధిలోని రూ 30 లక్షలతో పలు సిమెంట్ రోడ్లకు జడ్పిటిసి మైల రత్నకుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధే ద్వేయంగా పనిచేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి ప్రదాత జగనన్న ఎంపిక చేసిన పెడన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాముని రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని లక్ష్మీపురం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పులగం రాము, ఆకన సాయికుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ పులగం నరసింహారావు, గ్రామ వార్డు సభ్యులు కేతనేని రామకృష్ణ, పులగం వెంకట నరసింహారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి

# మహిళా స్వయం సహాయక సంఘాల పాత్ర గణనీయం







**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మహిళా సాధికారత లక్ష్యంగా స్వయం సహాయక మహిళ సంఘాలు పటిష్టవంతంగా పనిచేస్తున్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో వీటి పాత్ర గణనీయమైనదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో రు.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రం (టిటిడిసి), జిల్లా సమాఖ్య భవనాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో ఏర్పాటైన మహిళా స్వయం సహాయక సంఘాలు దినదిన ప్రవర్ధమానమై సంస్థాగతంగా బలోపేతం అయ్యాయని అన్నారు. మహిళా సంఘాలు పొదుపు చేయడం, రుణాలు తీసుకోవడం, తిరిగి కట్టడం జరుగుతోందని, తద్వారా దేశంలో బ్యాంకులు మంజూరు చేస్తున్న రుణాలలో మన రాష్ట్ర మహిళా స్వయం సహాయక సంఘాలే 30 శాతం భాగస్వామ్యంతో పాటు, బ్యాంకు రుణాలు రూ.20 లక్షల వరకు పొందుతున్నారని, రుణాల తిరిగి చెల్లింపు 99% కలిగి ఉన్నాయని తెలిపారు. ఇలాంటి వ్యవస్థ మిగతా దేశాల్లో, రాష్ట్రాల్లో లేదన్నారు. మహిళల సాధికారత విలువ తెలిసిన మన ముఖ్యమంత్రి వీటి బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ కృష్ణాజిల్లా కలెక్టరేట్లో శిక్షణ, అధికారిక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు సరైన సమావేశపు హాలు లేకపోవడం గుర్తించి, రాష్ట్ర సెర్ప్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అందుబాటులో ఉన్న డిఆర్డిఏ నిధులు, కలెక్టర్ నిధులు మొత్తం సుమారు రూ.5 కోట్లతో శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రం, జిల్లా సమాఖ్య భవన సముదాయం నిర్మించుకొనుటకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఇందులో స్వయం సహాయక మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకొనుటకు వీలవుతుందని, అంతేకాక వివిధ ప్రభుత్వ శాఖలు అధికారిక సమావేశాలు కూడా నిర్వహించుకొనుటకు బహుళ ప్రయోజనకారిగా ఉంటుందన్నారు.

జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తోట మునెమ్మ మాట్లాడుతూ తమ సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు భవనం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం కృషిచేసిన కార్యదర్శి, కలెక్టర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. చంద్రశేఖరరావు, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఇ విజయ కుమారి, జెడ్పి సిఈఓ జ్యోతి బసు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర నాయక్, ఏపిఎం లు సీసీలు కలెక్టరేట్ సిబ్బందిస్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో తంబళ్లపల్లి రమాదేవి



**చందర్లపాడు, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** మండలంలోని కాసర బాద గ్రామంలో శ్రీ కోదండ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నంది గామ నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొన్నారు. శ్రీ సీత రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రమాదేవికి శాలువాతో సత్కరించి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధిపత్య వర్గాలకోసం ఎంత కాలం ఊడిగం చేస్తారు!

**గుడివాడ, మేజర్ న్యూస్:** బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 80శాతం పైగా ఉండి రాజ్యాధికారాన్ని ఆధిపత్య వర్గాల వారికి కట్టబెట్టడం ఏంటని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు దారం కరుణాకరరావు ప్రశ్నించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలపై బహుజన్ సమాజ్ పార్టీ గోడపత్రికను బుధవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించి మాట్లాడారు. మన ఓట్లు మనకే వేసుకుని పాలకులుగా మరదామని నియోజక వర్గ ఇన్చార్జి బోసు బాబు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ముప్పూరు మరియబాబు, ఉపాధ్యక్షుడు బాబూరావు, నాయకులు మన్నేపల్లి నాగేశ్వర రావు, దోమతోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అరాచకపు వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేదు






**నందిగామ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ నియోజకవర్గ అధ్యక్షుడు మార్కాపుడి వరకుమార్, రాష్ట్ర/జిల్లా,మండల/పట్టణ,గ్రామ/వార్డ్ సెల్ ఎస్సి సెల్ నేతలతో సమావేశం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి, అనంత బాబు అనే ఎమ్మెల్సీ దళిత యువకుడ్ని కక్షతో కొట్టి చంపి ఆ శవాన్ని డోర్ డెలివరీ చేసినా దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. కల్తీ మద్యంతో దళిత ప్రాణాలతో చెలగాటమడుతూ మద్యపాన నిషేధమనే నినాదంతో వచ్చిన ఈ ప్రభుత్వం వైస్సార్ ప్రభుత్వం.. ఆ మద్యపానాన్ని అరికట్టలేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దళిత వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ అన్యాయంగా, అక్రమంగా కేసులు పెడుతూ దళిత యు వకుల్ని దళిత నాయకులను స్వేచ్ఛగా తిరగనీయకుండా చేస్తున్న ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని మన దళితులు అందరూ ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.ఎస్సి సెల్ నేతలు ఎక్కడికక్కడ బృందాలుగా ఏర్పడి గ్రామ గ్రామాన వార్డులలో ఈ దళిత ద్రోహి ప్రభుత్వం దళితులకు చేస్తున్న అరాచకాలను, అన్యాయాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి. తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వస్తేనే ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ఇంటింటికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతాల సృష్టికర్తలు ఇంజినీర్ విద్యార్థులు - డైరెక్టర్ బోయపాటి శ్రీను




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రపంచంలో అద్భుతాలను సృష్టించేది ఇంజినీర్ విద్యార్థులేనని, క్రమ శిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుందని ప్రముఖ చలన చిత్ర దర్శకులు బోయపాటి శ్రీను పేర్కొన్నారు. గుంటూరు నగర శివారు చౌడవరం లోని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 15, 16న రెండు రోజుల పాటు కొలరిడో-2024 పేరుతో జరుగుతున్న నేషనల్ లెవెల్ టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ ఫెస్ట్ గురువారం ప్రారంభమైనది. నాడు తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోయపాటి శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయపాటి మాట్లాడుతూ తానూ కూడా జె.కె.సి కళాశాల నుండే విద్యనభ్యసించి గురువులు నేర్పిన క్రమశిక్షణతోనే తాను ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానంలో రాణించడం గర్వకారణంగా ఉందని చెప్పారు. కనీ పెంచే తల్లిదండ్రులే దేవుళ్ళని, ప్రతి యువత సమాజ శ్రేయస్సులో భాగస్వాములవ్వాలని, ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు దానిని బాధ్యతగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి జీవితంలో ఎదురయ్యే సంఘటనలను ఆలోచనలతో బ్యాలెన్స్ చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని బోయపాటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోయపాటి శ్రీను ను కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ మెమొంటోను అందజేశారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో 5,100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు జరిగిన క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళాశాల ప్రాంగణ వాతావరణం కోలాహలంగా మారిపోయింది. కార్యక్రమంలో కళాశాల పాలకమండలి సభ్యులు పి. గోపి చంద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కార్యక్రమ నిర్వాహక కన్వీనర్ డా: పొన్నం కిశోర్, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# తెనాలి డీఎస్పీగా రమేష్



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: తెనాలి డీఎస్పీగా గురువారం ఎ.రమేష్ బాధ్యతలు స్వీకరిం చారు. ఎన్నికల బదిలీలో భాగంగా ఇప్పటివరకు డీఎస్పీగా ఉన్న జనార్ధనరావు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపిగా బదలీ కాగా ఆయన స్థానంలో మైలవరం డీఎస్పీగా పని చేస్తున్న రమేష్ తెనాలికి బదలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన నూతన డీఎస్పీకి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.

# జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలకు గ్రామమునకు చెందిన దోస్త్ మైక్ సెట్ ను గురువారం బహూకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి తెలిపారు. దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ మైక్ సెట్ ను పాఠశాలకు బహుకరించారు .దోస్త్ సేవలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభాదేవితో పాటు ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# పాత పైపుల స్థానంలో కొత్త పైపుల ఏర్పాటు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగర సమగ్రాభివృద్ధిలో భాగంగా శారదాకాలనిలో నూతనంగా చేపట్టిన సిసి డ్రైన్లు, రోడ్ల నిర్మాణ పనుల వలన కొన్ని ప్రాంతాల్లో ఉత్పన్నమైన త్రాగునీటి పాత పైప్ లైన్ ల మరమత్తులు, డ్రైన్ ల పక్కన ఉన్న పైప్ లైన్లు, నీటి కుళాయిలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ, పాత జిఐ పైప్ ల స్థానంలో నూతన పైప్ లైన్ లు ఏర్పాటు జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం శారదాకాలనిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పైప్ లైన్ మరమత్తు పనులను కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్.ఈ. క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అధికారులతో పనుల వేగవంతం పై పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శారదకాలనిలో ప్రస్తుతం రూ.4.3 కోట్ల అంచనాలతో నూతన సిసి డ్రైన్లు, రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనుల్లో చేపడుతున్న క్రమంలో కొన్ని లైన్లలో ఉత్పన్నమైన త్రాగునీటి పైప్ లైన్ల మరమత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. కాలనిలోని ప్రతి లైన్‌కు ప్రత్యేకంగా ఇంజినీరింగ్ సిబ్బందిని, పనుల పర్యవేక్షణకు ఏఈలు, డిఈఈలకు విధులు కేటాయించామని తెలిపారు. ఎక్కడైనా అనారోగ్య సమస్యలు గుర్తిస్తే వారి ఇంటికి వచ్చే త్రాగునీటి పైప్ లైన్



లను పూర్తిగా మార్చి నూతన లైన్ లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. పాత జిఐ పైప్ లైన్లు, డ్రైన్లకు సమాంతరంగా ఉన్న పైప్ లైన్ లను యుద్ధప్రాతిపదికన మార్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే శారద కాలనిలోని 31 లైన్ లకు పైప్ లైన్లలో మురుగ్నీరు వస్తే వెంటనే తొలగించడానికి నూతనంగా స్కవర్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. 24 ఇళ్ల తాగునీటి పైప్ లైన్లను మరమత్తు చేశామని, 231 డబుల్ ట్యాప్ లను డమ్మీ చేయడం జరిగిందని తెలిపారు. ఎమినిటి కార్యదర్శుల ద్వారా ఉదయం, సాయంత్రం షుమారు 1040 క్లోరిన్ శ్యాంపిల్స్ తీస్తున్నామని, అందులో క్లోరిన్ తగిన మోతాదులోనే ఉన్నట్లు తేలుస్తుందని తెలిపారు. డ్రైన్ కు సమాంతరంగా ఉన్నట్లు గుర్తించిన 88 ట్యాప్ ల్లో 74 ట్యాప్ లను షిఫ్ట్ చేశామని తెలిపారు. ఇప్పటికే నగరంలోని 45 రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేస్తున్నామని, శుభ్రం చేసిన తేదీ, తర్వాత చేసే తేదీలను రిజర్వాయర్ దగ్గర బోర్డ్ పై రికార్డ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రిజర్వాయర్ల వద్ద ఏర్పాటు చేసిన క్లోరిన్ ప్లాంట్ ల ద్వారా త్రాగునీటిలో తప్పనిసరిగా 2పిపిఎం క్లోరిన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో నగరానికి వేసవిలో త్రాగునీటి అవసరాల కోసం ప్రభుత్వాన్ని పులిచింతల నుండి నీటిని విడుదల చేయాలని కోరగా వచ్చిన నీటిలో టర్బిటి అధికంగా ఉందని, ప్రజలు కొంత కాలం నీటిని కాచి చల్లార్చి త్రాగాలని పత్రికా ముఖంగా గత నెల 27న తెలియచేశామని తెలిపారు. గుంటూరు నగరానికి మెరుగైన, అన్ని ప్రాంతాలకు త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకంకు ప్రభుత్వం రూ.183 కోట్లకు అనుమతులు మంజూరు చేసిందని త్వరలో ఉండవల్లి నుండి గుంటూరు వరకు, సంగంజాగర్లమూడి నుండి గుంటూరుకి రెండో పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు.

# సందడిగా రవి దేవరాజు ప్రమాణస్వీకారం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆళ్ల రవి దేవరాజు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్ తో పాటు నియమించిన 19 మంది పాలకవర్గం సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేత సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, విజయవాడ, జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ప్రత్తిపాడు మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చైర్మన్ ఈ సందర్భంగా వెల్లడించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ కామ్ హ్యాండ్ బుక్ - 2024 ను గుంటూరు జిల్లా ఖజానా అధికారి బి.రాజగోపాల రావు గురువారం ఆవిష్కరించారు. ఈ డైరీ కమ్ హ్యాండ్ బుక్ నందు ప్రభుత్వ ఉద్యోగులకు , విశ్రాంతి ఉద్యోగులకు కావాల్సిన వెబ్ సైట్ అడ్రస్ లు , పెన్షన్ రూల్స్ జీతభత్యాలకు సంబంధించిన మాస్టర్ స్కేల్స్ కొత్త పి.అర్.సి 2020 కు సంబంధించిన డి ఎ రేట్లు, ఫండమెంటల్ రూల్స్ ఉంటాయి. ఉద్యోగులకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు తదితర అంశాలు ఇందులో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు, మురళి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మహిళా విభాగం జిల్లా నాయకులు హేమలత, అనిత, నీలిమ, లలితకుమారి, లీలా బాయి, ఓపియస్ సాధన సమితి డిప్యూటీ కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మీకు మంచి జరిగి ఉంటేనే నాకు ఓటేయండి










మేజర్ న్యూస్ ఫిరంగిపురం : ప్రజలు మోసపోకుండా వలంటీర్లే అవగాహన కల్పించాలని, చంద్రబాబుకు ఓటు వేయటం అంటే ఐదేళ్ల కింద వదిలించుకున్న చంద్రముఖిని మళ్లీ ఇంటికి పిలిపించుకోవడమే అని అన్నారు. వలంటీర్లను చూస్తే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని బాబును నమ్మితే.. మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని ప్రజలకు వాలంటీర్లు చెప్పాలని జగన్ అన్నారు. ప్రసంగం అనంతరం సీఎం జగన్ వంటీర్లకు పురస్కారాలు అందజేత.. ప్రతి శాసనసభా నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వలంటీర్ల చొప్పున.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 875 మంది వలంటీర్లకు సేవావజ్ర అవార్డుతోపాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్, రూ.45,000 చొప్పున నగదు బహుమతి అందించారు.

## అభివృద్ధి సహిత.. ఆహ్లాదభరిత



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటున్న అంకిరెడిపాలెంలో ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న ఆధునీకరణ, సుందరీకరణ పనులను ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, ఐఏఎస్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎం.డీ రాజశేఖరరెడ్డి, కార్పొరేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి గురువారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యనమదల నందుగల గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ.లో హెల్ప్ ఫౌండేషన్స సత్తనపల్లి నెహ్రూ యువ కేంద్ర గుంటూరు అనుబంధ సంస్థ, నేత్రాలయ ఐ కేర్ (తెనాలి) సంయుక్త ఆధ్వర్యంలో లిఉచిత కంటి వైద్య శిబిరం. నిర్వహించారు ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్కె రామకోటయ్య ప్రారంభించి మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని రోజువారి అలవాట్లతో కంటి చూపు ముందగిస్తుంది . అందుకే కళ్ళను జాగ్రత్తగా చూసుకోవడం మన బాధ్యత అని అన్నారు. కళాశాల డైరెక్టర్ గోగినేని సాంబశివరావు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు షేక్ సైదా మాట్లాడుతూ చాలామంది కళ్ళ విషయంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తారు. అయితే చాలామంది కంటి సమస్యలు తలెత్తినప్పుడు దృష్టిలోపాలు ఏర్పడనప్పుడు వెంటనే డాక్టర్ని సంప్రదించినట్లయితే డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలి కంటి చూపు కోసం మార్చుకోవాల్సిన అలవాట్లు మొబైల్ ఫోన్ స్క్రీన్ లపై చిన్నగా ఉండే అక్షరాలు చదవొద్దు స్క్రీన్ లకు ఎక్కువగా అతుక్కుపోతే కళ్ళకు హాని కలిగిస్తుంది కళ్ళు పొడి బారి పోతాయి తినే ఆహారం కూడా కంటిచూపు మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, కాలేజీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ అధ్యాపక బృందం హాస్పటల్ సిబ్బంది సుభాని భవాని తదితరులు పాల్గొన్నారు.

## నృసింహానంద భారతీస్వామి జయంతి

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురువారం సాయంత్రం విరూపాక్ష పీఠాధిపతి శ్రీ నృసింహానంద భారతీస్వామి 111వ జయంతోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారి రచనలపై లఘు ప్రసంగాలు జరిగాయి. సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కె.వి. శ్రీరంగనాయకి అధ్యక్షత వహించారు. సాహితీవేత్త డాక్టర్ యన్.సి.హెచ్. మైథిలి కుశలవలు పుస్తకంపై, డాక్టర్ యం. లలితకుమారి గీతాగోవిందంపై, డాక్టర్ ఇందిరా స్వప్నవాసవదత్తంపై, డాక్టర్ వి. నగరాజ్యలక్ష్మి భాగవత చంపు కావ్యంపై ప్రసంగం చేశారు. కార్యక్రమంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ కమిటి అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ 30వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం త్రయి పుస్తకావిష్కరణ సభ జరుగుతుందన్నారు.

# నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు : మంత్రి విడుదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనం పెంపునకు పలు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజనీ అన్నారు. గురు వారం నగరంలోని 49 వ డివిజన్ పోస్టల్ కాలనీ నందు 25 లక్షల రుపాయలతో నగర పాలక సంస్థ అభివృద్ధి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోస్టల్ కాలనీ పార్క్ ను నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గారు మరియు యం.యల్.సి లేళ్ళ అప్పిరెడ్డి గార్లతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరంలో పచ్చదనం పెంపుకు మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్థానిక ప్రజలు ఉండేలా పార్కులను ఆధునిక హంగుల తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అం దులో భాగంగా 49 వ డివిజన్ పోస్టల్ కాలనీ నందు 25 లక్షల రూపాయలతో పార్క్ నందు వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ఆట వస్తువులు, గ్రీనరి ఇంకా ఇతర అభివృద్ధి పనులు నిర్వహించామ న్నారు. పార్కులను స్థానికులకు ఎంతగానో ఉపయోగపడేలా, ఆహ్లాదం, ఆరోగ్యం అందించేలా అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికె నగరంలోని అనేక పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేశామని, ముఖ్యంగా గాంధి పార్కును అభివృద్ధి చేశామని తెలియచేశారు. పార్కుల అభివృద్ధితో పాటు నగరంలో అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయలను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేశారు. తొలుత శిలా పలకాన్ని ఆవిష్కరించి, పార్క్ ప్రధాన ద్వారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, అందుగుల సంతోష్,జిల్లా గ్రంధాలయాల పరిషత్ చైర్మన్ బత్తులు దేవానంద్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు బోగిసం ప్రసాద్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడిరవీంద్ర (నానీ) ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కోవెలమూడి మాట్లాడుతూ ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారిరైతుల బతుకు చిత్రం పై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారింది. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటి అని ప్రశ్నించారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లిందన్నారు.. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్త రూపంగా నిలిచింది రాజధాని ఫైల్స్ వేల మంది రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరుగా ఈ సైకో సీఎం. మార్చారన్నారు వైకాపా నేతలు అమరావతి రైతుల ఉసురు పోసుకున్నాడు రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఆ రాష్ట్ర సిఎం అడ్డుకోవడం దారుణం.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని ఛిద్రం చేసిన తుగ్లక్ సీఎం జగన్ గా అనువర్ణించారు. మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసిన మూరు?డు జగన్ అని అన్నారు ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూశాడు. అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాట మార్చాడు. మడమ తిప్పని నేత ఆంధ్రుల రాజధాని అమరావతిపై యూటర్న్ తీసుకున్నాడో చెప్పాలన్నారు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఇలాంటి విపరీత బుద్ధులు పుట్టాయి. తెలుగుదేశం పార్టీకి వస్తున్న మైలేజ్ ను చూసి ఓర్వలేక సైకో చేష్టాలు చేస్తున్నారు. రాజధాని నిర్మించడం వైసీపీకి రాదు.... నిర్మించిన అనుభవం కూడా లేదు. చంద్రబాబు నాయుడు మహాపవేతంలా ప్రారంభించిన అమరావతిని కావాలనే అడ్డుకున్నారు. నిన్నటి దాక మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని అంటుంది. పక్క రాష్ట్రాల దగ్గర రాజధానిని కావాలి అని అడుక్కునే స్థాయికి ఏపీని దిగజార్చింది వైకాపా సైకో. టీం అని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో ఏపీని నిలువు దోపిడి చేసింది జగన్ ప్రభుత్వమని విమర్శించారు. ఈ ఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

# కార్పొరేషన్ కార్యాలయం కాదు కరప్షన్ కార్యాలయం - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా , నగరపాలక సంస్థ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల గుంటూరు తూర్పు నియోజకవర్గం లో కలుషిత నీటి వల్ల డయేరియా విజృంభించడం వల్ల ప్రజల ప్రాణాల కోల్పోయే పరిస్థితి వచ్చిందనీ గుంటూరు తూర్పు నియోజక వర్గం తెదేపా ఇంచార్జ్ నసీర్ గురువారం అన్నారు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొం దుతున్న సలాం ని పరామర్శించిన మొహమ్మద్ నసీర్ గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని పోత్తూరు వారి తోట ప్రాంతానికి చెందిన సయ్యద్ సలాం అనే యువకుడు డయేరియా వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండటంతో సమాచారం అందుకున్న గుంటూ రు తూర్పు టిడిపి ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ వెళ్లి పరామర్శించారు, పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో జి జి హెచ్ సూపరింటె డెంట్ కిరణ్ కుమార్ తో పేషెంట్ పరిస్థితిని వివరించి తనకు మెరుగైన వైద్యం అందిం చాలని తనకు ఏదైనా జరిగితే దానికి బాధ్యత పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా, నగరపాలక సంస్థ కమిషనర్దే నని గత పది రోజులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో డయేరియా వల్ల ఇబ్బంది పడుతున్న నగరపాలక సంస్థ ఎమ్మెల్యే చర్యలు తీసుకోకపోవడం వలన దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుని అవినీతిమయంగా మారినా కార్పొరేషన్ వలన ఈరోజు ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితికి వచ్చిందని సలాంకి ఆరోగ్యం కుదుటపడకపోతే నగరపాలక సంస్థని, శాసనసభ్యుడి కార్యాలయంని స్థానిక ప్రజలతో కలిసి చుట్టుముడతామని హెచ్చరించారు

## వాలంటీర్లే రేపు కాబోయే లీడర్లు

ఫిరంగిపురం మేజర్ న్యూస్ : వివక్ష లేకుండా ప్రతీ పేదవాడికి పథకాలు అందిస్తున్నామని వాలంటీర్లు రాబోయే రోజుల్లో భావి లీడర్లు అవుతారని సీఎం జగన్ మోహన రెడ్డి అన్నారు. ఫిరంగిపురంలో మండలంలోని రేపూడి గ్రామ సమీపంలో గురువారం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని వాలంటీర్లకు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో మనం ప్రవేశపెట్టిన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆసుపత్రులు మారాయని పేర్కొన్నారు. ఇంటింటి ఆర్యోగాన్ని దృష్టిలో పెట్టుకొని సురక్ష ప్రవేశపెట్టాం. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ,ప్రతీ పనికి కార్యాలయా చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.వాలంటీర్లు సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారు. కులం,మతం , ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేది. గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదు" అని సీఎం చెప్పారు.ఈ రోజు నా చెల్లెమ్మలు, తమ్ముళ్ల మధ్య ఈ కార్యక్రమం చేసుకోవటం చాలా ఆనందంగా ఉందని ,ప్రజల చెంతకు సంక్షేమాన్ని చేరవేసే వారధులు వలంటీర్లు మీరు వలంటీర్లు కాదు..సేవా హృదయాలన్నారు. రాష్ట్రంలో 2 లక్షల 60 వేల మంది వలంటీర్లు నా సైన్యం అన్నారు సేవావజ్రాలకు రూ. 30 వేల నుంచి రూ. 45 వేలకు , సేవారత్నలకు రూ. 20వేల నుంచి రూ.30 వేలకు , సేవా మిత్రలకు రూ.10 వేల నుంచి రూ.15వేలకు పెంచామని జగన్ తెలిపారు. మీ నిజాయితీని గుర్తిస్తూ నాలుగేళ్లుగా బహుమతులు ఇస్తున్నామన్నారు ప్రజలను మోసం చేయడానికే చంద్రబాబు సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారు, బాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుందన్నారు మన పాలనలో లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయన్నారు.

# వాలంటీర్లు.. ప్రజా సంక్షేమ వారధులు..



## జిల్లాలో 10,150 మంది వాలంటీర్లకు అభినందన పురస్కారాలు

## 9,982 మందికి సేవా మిత్ర, 133 మందికి సేవా రత్న, 35 మందికి సేవా వజ్ర

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల ఫలాలను అవినీతి రహితంగా, పారదర్శకంగా గ్రామ, వార్డు వాలంటీర్ల సైన్యం లబ్ధిదారులకు అందిస్తోందని.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ వాలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సేవా సైన్యానికి సలాం.. అంటూ వరుసగా నాలుగో ఏడాది ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో వాలంటీర్లకు అభినందన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె.అనురాధ తదితరులతో కలిసి వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతతో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా గొప్ప ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. కులం, మతం, రాజకీయాలు వంటి వాటితో సంబంధం లేకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాల ఫలాలు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు అందుతున్నాయన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని 50 లేదా 100 కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అందించడంలో అవినీతికి తావులేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్నారన్నారు. వీరి సేవలకు గుర్తింపుగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రదానం చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత బాగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

### జిల్లాలో మొత్తం 10,150 మందికి పురస్కారాలు

సచ్ఛీలత, ప్రజలకు అందుబాటు, పనితీరులో ప్రగతి, కుటుంబాల సంతృప్తిస్థాయి, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, ప్రజలకు అన్ని విధాల సహాయసహకారాలు అందించడం తదితర అంశాల ఆధారంగా ప్రభుత్వం వాలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి మొత్తం 10,150 మంది వాలంటీర్లు పురస్కారాలకు ఎంపికయ్యారని.. వీరిలో 9,982 మంది సేవా మిత్ర, 133 మంది సేవా రత్న, 35 మంది సేవా వజ్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు. సేవా వజ్ర పురస్కారం కింద రూ. 45 వేలు నగదు బహుమతిబీ సేవా రత్న పురస్కారం కింద రూ. 30,000 నగదు బహుమతిబీ సేవా మిత్ర పురస్కారం కింద రూ. 15 వేలు నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌లతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నుంచి 10 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో పండగ వాతావరణంలో సత్కార కార్యక్రమం జరగనుందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## 18న కబాడ్డీ జట్టుల ఎంపిక

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 18 వ తేది ఉమ్మడి కృష్ణాజిల్లా పురుషులు, సబ్ జూనియర్స్ బాల బాలికల కబాడ్డీ జట్టుల ఎంపిక అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని కృష్ణాజిల్లా కబాడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషుల యొక్క బరువు 85 కేజీల లోపు, సబ్ జూనియర్స్ బాల బాలికల బరువు 55 కేజీల లోపు ఉండాలని, సబ్ జూనియర్స్ బాల బాలికల సెలక్షన్‌లో పాల్గొనడానికి 19.03.2008 వ తేది తరువాత పుట్టిన వారు మాత్రమే అర్హులని చెప్పారు. పాల్గొనే క్రీడాకారులు వచ్చేటప్పుడు ఒరిజినల్ ఆధార్ కార్డులతో రావాలని తెలియచేశారు. మరిన్ని వివరాలకు 9704063555 లను సంప్రదించాలన్నారు.

## చైతన్య కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్సీ అరుణ్ అభినందనలు



**నందిగామ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన చైతన్య కాలేజ్ ఏసి క్యాంపస్ విద్యార్థులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు వీసం శివలక్ష్మి (99.75), సిహెచ్ మనోజ్ఞ (98.49), ఎం దుర్గా సాయి కార్తీక్ (98.48), ఎన్.హర్షవర్ధన్ బాలు (98.01) లను శాలువాలతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం చైతన్య కళాశాల యాజమాన్యం మనోజ్, సింధూర, కార్తీక్, శాంతి ప్రత్యూషా లను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరు లంకాదొడ్డి, మామిడికోళ్ళ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం లంకాదొడ్డి, మామిడికోళ్ళ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆపార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ టిడిపి మేనిఫెస్టోను వివరించి, పార్టీని గెలిపించాలని నాయకులు కోరారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, పార్టీ నాయకులు వల్లభనేని బాబురావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, డోకిపర్రు గ్రామ టీడీపీ అధ్యక్షుడు వీరమాచినేని శివ ప్రసాద్, నాయకులు వీరమాచినేని మురళి,జయరామ్, రత్నాకర్, సజ్జ నాగభూషణం, శివాజీ రెడ్డి, నాగలక్ష్మి, పల్లబోతు ఏడుకొండలు, కూరేళ్ళ శ్రీరాములు, కోటేశ్వరరావు, అబ్దుల్ మజిద్, మహబూబ్ బేగ్,మాజీ సర్పంచ్ జోగి వెంకటేశ్వరావు, జోగి దుర్గాప్రసాద్, జోగి ఆంజనేయులు, అంకాలరావు,చిలకా నాగరాజు, కోటేశ్వరరావు,వీర్ల రాంబాబు, జుజ్జువరపు లచ్చయ్య, సజ్ఞానం, సజ్జల నాగలక్ష్మి, మామిడికొళ్ళ టిడిపి నాయకులు చిత్రము నాగేశ్వరరావు, తోట మల్లికార్జునరావు, తోట రాధిక, కాటూరి సాగర్ బాబు, సర్పంచ్ మన్నెం పద్మావతి, మండల జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మాదాస శ్రీనివాసరావు, కుప్పినేని శేషవేణి, అడబా బాబి, బుల్ల కింగ్, గణేష్, ఫణి కుమార్, వెంకటరామరాజు, వెంకట రామాంజనేయులు, అమజాల మురళి, పాగోలు సురేష్ పామర్తి కొండా, వేణు, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, సీటీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## సహాయ ఫౌండేషన్ సేవలు నిరూపమానం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గడిచిన కాలంలో సహాయ ఫౌండేషన్ తో కలిసి నడిచి 1300 సేవా కార్యక్రమాలు పూర్తి అయిన సందర్భంగా సేవా క్యాంటీన్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్.ఐ.సి సీనియర్ డివిజనల్ మేనేజర్ జీ సుధాకర్ బాబు మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ సేవలు నిరూపమనమైనవని, సర్వజన ఆసుపత్రికి అతి సమీపంలో నిర్వహించే ఈ సేవా క్యాంటీన్ సేవలు పేదలు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు ఇలా అవసరమైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. సహాయ ఫౌండేషన్ లో మహిళల పాత్ర ఘనమైనదని, మహిళలు ముందున్న ఏ కార్యక్రమమైన విజయవంతం అవుతుందన్నారు. సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడంలో భాగంగా ఎల్ఐసి ఆఫ్ ఇండియా తమవంతు సహకారం అందిస్తుంది అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన వి.వి. ఫణి రామ్ కుమార్ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ సేవలు నిత్యం పేద ప్రజలకు చేస్తున్న సేవలు గమనిస్తున్నానని సహాయ ఫౌండేషన్ సభ్యులు మంచి ఆలోచన విధానం, క్రమశిక్షణతో పని చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఎస్‌బిఐ మచిలీపట్నం వారు కూడా సిఎస్ఆర్ ఆక్టివిటీస్ లో భాగంగా సహాయ ఫౌండేషన్ కు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షులు యం.డి. ఉస్మాన్ బాషా, రోటరీ క్లబ్ సెక్రటరీ అనుపమ, కాల్ ఫర్ బ్లడ్ నిర్వాహకులు వెంకన్న బాబు, మానవతా స్వచ్ఛంద సంస్థ కృష్ణాజిల్లా డైరెక్టర్ ముదిగొండ శాస్త్రి, మైనారిటీ నాయకులు బాషు, మహిళ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కోన వెంకటేశ్వరమ్మ, నూర్జహాన్, యం.లక్ష్మీ కాంతం, కొండవీటి సుధారాణి, మీడియా విభాగం కాగిత సాంబశివరావు, మట్టా రాధ కృష్ణ మూర్తి, శ్రవణం శివ, కత్తి చెంచయ్య, ఖాజా, మౌలాలి, అనిల్, బడుగు ఉమ, అల్లాడ శ్యామల, సూదబత్తుల లక్ష్మీ, విన్నకోట సంధ్య, తుమ్మ కామేశ్వరి, వేమూరి శ్రీదేవి, ఎస్. నాగ ఉమ దేవి, కునపరెడ్డి లక్ష్మీ, పి.కృష్ణకుమారి, కాసాని కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**చందర్లపాడు, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** మండలంలోని కాసర బాద గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతా సమేత శ్రీ కోదండ రామ చంద్రస్వామి, లక్ష్మణ స్వామి వారు, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సొంత నిధులు రూ.50 వేల ను అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి.. స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని శాలువాతో సత్కరించి.. ఆలయ నిర్మాణానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సోసైటీ సాయం అందచేశారు. ఈ నెల 12 వ తేది సోమవారం రాత్రి అవనిగడ్డ సివారు వసుమట్ల కాలనీకు చెందిన రెండు కుటుంబాలకు చెందిన గృహాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ కృష్ణాజిల్లా అవనిగడ్డ శాఖ చైర్మన్ వంగర శేషగిరిరావు ఆద్వర్యంలో ఒకొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, 31 వస్తువులు గల వంట పాత్రల బాక్స్, వంట సరుకులు, కూరగాయాలను రెడ్ క్రాస్ సోసైటీ ప్రసిడెంట్ తహశీల్దార్ ఎం సునీల్ కుమార్ చేతుల మీదుగా బాధితులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ స్టేషన్ ఫైర్ అధికారి ఎస్.వి.వి. ప్రసాద్, ఆర్.ఐ చైతన్య, ప్రభుత్వ డిగ్రి కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ వీర కుమారి, బచ్చు ఆదినారాయణ, యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భక్తిరంజని

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బ్రాడీపేట ఓంకార క్షేత్రంలో 90వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలలో భాగంగా గురువారం స్వరరాగసుధ ఆధ్వర్యంలో భక్తిరంజని ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకులు ఆర్.పి.యల్. నరసింహారావు, కె.వి సాయిబాబా శర్మలు తమ గాత్ర ధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ఇన్సూరెన్స్ లేని 55 వాహనాలపై కేసు



గుంటూరు క్రై%శీ%, మేజర్ న్యూస్: గుంటూరు రవాణా శాఖ అధికారులు ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కొరడా ఝులిపించారు. 35వ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా జాతీయ రహదారిపై గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఉపరవాణా శాఖ కమిషనర్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి 55 కేసులు నమోదు చేశారు. ఇన్సూరెన్స్ ఉండటంవల్ల కలిగే లాభాలను వాహన చోదకులకు వివరించారు. ఎంవిఐలు గోపాల్, మల్లేశ్వరి, సౌజన్య తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

## ఇసుక దోపిడీని వెలుగులోకి తెస్తే దాడి చేస్తారా? : చంద్రబాబు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విలేకరి పరమేశ్వరరావుపై ఇసుక దొంగల దాడిని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. అడ్డగోలు ఇసుక దోపిడీని వెలుగులోకి తెస్తే ప్రాణాలు తీస్తారా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ సీఎం అయిన నాటి నుంచి వైసీపీ అక్రమాలను ఎండగడుతున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. పరమేశ్వరరావుపై దాడి చేసిన గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలు ఎన్జీటీకి నివేదికలు ఇచ్చాయని, ఇంత జరుగుతున్నా కలెక్టర్లు కూడా పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. అధికార వైసీపీ ఇసుక మాఫియాపై భవిష్యత్తులో చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు.

## వాస్తవాలు వెలికితీసిన రాజధాని ఫైల్స్ కాబట్టే చిత్ర ప్రదర్శనను వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాజధాని అమరావతి రైతుల కష్టాలు, కన్నీటి గాథలపై రూపొందిన రాజధాని ఫైల్స్ చిత్ర ప్రదర్శనను అడ్డుకోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన రైతాంగ సంఘర్షణ, వాళ్ల కన్నీటి వ్యథల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని, ఈ సినిమాలో ఎటువంటి ఇబ్బందకరమైన సన్నివేశాలు లేవంటూ సెన్సార్ బోర్డు సైతం అనుమతులు ఇచ్చినా వైసీపీ నాయకులు కోర్టుకు వెళ్లి విడుదలపై స్టే తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు.



నాడు విపక్షంలో అమరావతి రాజధాని ఏర్పాటును స్వాగతించిన జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు... అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది నిజం కాదా? నిన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారు. ఐదేళ్ల పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ చిత్రాన్ని అడ్డుకుంటున్నారని మోహనకృష్ణ మండిపడ్డారు. తల్లి లాంటి తమ భూములు రాజధాని నిర్మాణం కోసం ఇచ్చి రైతులు... జగన్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో దగాపడి గత 1520 రోజులుగా రోడ్లపై ధర్నాలు చేస్తున్నా వారి త్యాగాలను ఏమాత్రం లెక్కచేయని వైసీపీ నాయకులు... మూడు గంటల సినిమా చూసి భయపడుతున్నారంటే సినిమా యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కడమే కారణమన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా చూస్తే తనను ప్రజలు ఛీ కొడతారని జగన్‌రెడ్డి భయపడి... సినిమా ప్రదర్శన అడ్డుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల తన చెత్త పాలనపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఆపగలరా? ఎన్ని కుట్రలు చేసినా రాజధాని ఫైల్స్ సినిమాలోని వాస్తవాలు ప్రజలకు తెలియకపోదని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజా క్షేత్రంలో వైసీపీకి శిక్షణ తప్పదని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో పలువురు నేతల చేరిక





గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. వివిధ నియోజకవర్గాల్లో నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెబుతూ టీడీపీలో చేరుతున్నారు. బుధవారం శ్రీకాళహస్తి, కుప్పం నియోజకవర్గాలకు చెందిన ముగ్గురు జడ్పీటీసీలు, పలువురు నేతలు టీడీపీలోకి రాగా గురువారం కర్నూలు, కదిరి, రాయదుర్గం, కోవూరు, అద్దంకి నియోజకవర్గాలకు చెందిన నేతలు ఉండవల్లి నివాసంలోని చంద్రబాబు సమక్షంలో చేరారు. కోవూరు నియోజకవర్గానికి చెందిన నెల్లూరు జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు సూరా శ్రీనివాసులు రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం జడ్పీటీసీ సూరా దీప, కౌన్సిలర్ అందె ప్రత్యూష, అద్దంకి నియోజకవర్గానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్నవెంకటరెడ్డి, సంతమాగులూరు ఎంపీపీ ఏనుబర్ల యలమంద, కర్నూలు నియోజకవర్గానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాసీ, వాసవీ పైపుల కంపెనీ అధినేత సత్రశాల జగన్నాథ్ గుప్తా, కదిరి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీపీలు పుల్ల విజయారెడ్డి, ఆవుల మనోహర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటన్ బోర్డు మాజీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ నీలకంఠారెడ్డి, సహా ఆయా నియోజకవర్గాల మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్ లు, సీనియర్ నాయకులు టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్, పాల్గొన్న అధికారుల దృశ్యమాలిక













# నందిగామ పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



నందిగామ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్: పట్టణంలో 16వ వార్డులో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పాలన గాడి తప్పిందని పాలనను గాడిలో పెట్టాలంటే చంద్రబాబు నాయుడుకే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో టీడీపీని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందిదాచుకోవడం.. దోచుకోవడం మినహా రాష్ట్రానికి జగన్ మోహన్‌రెడ్డి చేసిందేమీ లేదు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ వైకాపా ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుంది.వైసీపీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, టీడీపీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని అన్ని వర్గాల భావిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కత్తు రోజుల శ్రీనివాసచారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, షేక్ ఖాజా, , వడ్డెల్లి సాంబశివరావు, మనబోతుల శ్రీరామ్, పట్టణ ఉపాధ్యక్షుడు కుప్పాకుల శ్రీనివాసరావు,రంగిశెట్టి హుస్సేన్ రావు, ఆనం బుచ్చిబాబు, వీసం జగదీష్, దారెల్లి బుజ్జి,కామ బాబురావు, చంటి, షేక్ ఇస్మాయిల్, అన్నవరపు వెంకటేశ్వరరావు, ఉదయ్ , షేక్ బాషా, కుదారి రామకృష్ణ, గాంధీ, షేకిమాం జానీ, మధుసూదన్ రావు, చాకిరి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసం



విజయవాడ, మేజర్ న్యూస్ : జగన్‌లాంటి దుర్మార్గుడు వస్తారని తెలిస్తే అమరావతి రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చేవారు కాదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముక్కోటి దేవతలు కూడా జగన్ నుంచి అమరావతిని కాపాడలేకపోయారని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంపై సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేశ్ కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం రాత్రి జరిగింది. టీడీపీ అధినేత చంద్రబాబు పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అందించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "ఐదేళ్లలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసమైంది. వైసీపీ అరాచకాలకు నేను, పవన్ కల్యాణ్ కూడా బాధితులమే. విధ్వంసం అనేది ఒక పుస్తకం కాదు. జర్నలిస్టు ధర్మాగ్రహం. సురేశ్ కుమార్ కూడా రేపు వైసీపీ బాధితుడు అవుతారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలనపై పుస్తకం రావడం చరిత్రలో ఇదే తొలిసారి. నియంతపాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసమైంది. ఐదు కోట్ల మంది ప్రజల మనసులో ఏముందో 185 అంశాలతో ఇందులో స్పష్టంగా రాశారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని సైకో అని పిలుస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఐదేళ్లుగా అమరావతిలో ఆస్తులను విధ్వంసం చేశారు. 3 రాజధానుల పేరుతో ఆటలాడుతున్నారు. ఇప్పుడు నాలుగో రాజధాని అంటున్నారని వ్యాఖ్యానించారు.

**ఈ పుస్తకం..భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయి : పవన్ కల్యాణ్**

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ విధ్వంసం పుస్తకంలో కొన్ని పేజీలు చదివాను. ప్రజల పక్షాన రాశారు. కూల్చివేతలతో మొదలైన ప్రభుత్వం కూలిపోతుంది. వైసీపీ వ్యతిరేక ఓటు ఎందుకు చీలకూడదో ఈ పుస్తకంలో వివరించారు. 2019 నుంచి ఈరోజు వరకు చాలా ఇబ్బందులు పడ్డాం. రాష్ట్రంలో ప్రజలు అనుభవించిన కష్టాలను ఇందులో రాశారు. విధ్వంసం పుస్తకం భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయిగా ఉంటుందని తెలిపారు.

### రాష్ట్రంలో పేట్రేగిపోతున్న ఎర్ర చందనం మాఫియాపై

## గవర్నర్‌కు టీడీపీ ఫిర్యాదు



విజయవాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితి గురించి తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టికి తీసుకువెళ్లారు. నేరాలను ప్రేరేపిస్తూ, నేరస్థులను వైసీపీ పాలకులు కంటికి రెప్పలా కాపాడుతున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుంటూ ప్రతిపక్షాలు ప్రశ్నించకుండా చూసుకుంటుంది. శేషాచలం అడవుల్లోనే దొరికే అరుదైన ఎర్ర చందనంను ప్రభుత్వమే స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకొని మాఫియాను ప్రేరేపిస్తుందని వారు ఆరోపించారు. వైసీపీ నేతల ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఎర్ర చందనం స్మగ్లింగ్‌ను అడ్డుకున్న అన్నమయ్య జిల్లా చిన్నపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కె. గణేష్‌ను సైతం ఎర్ర చెందనం మాఫియా కారుతో గుద్ది చంపారని వారు తెలియజేశారు. ఎర్ర చందనం స్మగ్లరైన విజయనంద రెడ్డిని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా నియమించటమే కాకుండా రానున్న సార్వత్రిక ఎన్నకల్లో చిత్తూరు నుంచి బరిలోకి దింపేందుకు అధికార పార్టీ ఆలోచిస్తుందని వారు అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో క్రైమ్ రేటు అధికంగా ఉంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడి, ఎర్ర చందనం మాఫియాకు బలైన కె.గణేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై చంటి బాబు




నందివాడ, మేజర్ న్యూస్: కృష్ణజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అజ్మి ఉత్తర్వులు మేరకు డీఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో రూరల్ సి.ఐ యేసుబాబు అధ్వర్యంలో నందివాడ ఎస్సై ఎన్.చంటి బాబు నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల జనార్ధనపురం, ఇలపర్రు, లక్ష్మీ నరసింహ పురం గ్రామలలో పోలింగ్ కేంద్రాలను గురువారం పరిచిలించారు.ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ నందివాడ మండలంలో లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ చేయడమే ప్రధాన లక్ష్యమని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఏ విధంగాను శాంతి భద్రతలకు, సమస్యలు ఉత్పన్నం కాకుండా,చట్ట ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేయడమే తమ కర్తవ్యమని ఆయన అన్నారు.ప్రణాళికాబద్ధంగా తగిన బందోబస్తు మరియు మహిళల భద్రత, వారి రక్షణ కొరకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ,మహిళా సాధికారత కొరకు అహర్నిశలు కృషి చేస్తామని, ప్రతి ఒక్క బాధితుడికి తక్షణ పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరుస్తూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు మత్తు పదార్థాలు గంజాయి,అక్రమ మద్యాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సిబ్బంది పట్ల ప్రజలలో నమ్మకం,విశ్వసనీయత కలిగే విధంగా అందరి సహకారంతో పోలీసు సేవలను ఫ్రెండ్లీ పోలీసింగ్ కల్పిస్తూ ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై చంటి బాబు వెల్లడించారు.



## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

చల్లపల్లిమేజర్ న్యూస్ : ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 27వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, నిడమానూరి దిలీప్కుమార్, నాదెళ్ల వెంకట నరసయ్య, మేకా శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనాథ పిల్లలకు ఉచిత విద్య, బ్లడ్ బ్యాంకు ద్వారా రక్తసేకరణ, తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఉచితంగా రక్తం సరఫరా, ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ, మహిళా సాధికారితకు కార్యక్రమాలు, న్యూట్రిఫుల్ యాప్ ద్వారా ఉచిత వైద్య సలహాలు, ఎన్టీఆర్ సుజల ద్వారా పరిశుధ్యమైన తాగునీటి సరఫరాతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ ట్రస్టు అత్యంత సమర్ధవంతంగా నడిపిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. మదుసూధనరావు, వైస్ ప్రిన్సిపాల్ డి.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమా నిలిపివేత

**ప్రదర్శన నిలిపివేయించటంపై ఆర్ఐను ప్రశ్నిస్తున్న ప్రేక్షకులు**



చల్లపల్లి మేజర్ న్యూస్ :చల్లపల్లి కోమలా థియేటర్లో గురువారం ప్రదర్శించిన రాజధాని ఫైల్స్ సినిమాను రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. మార్నింగ్ షో ప్రదర్శన ఇంటర్వెల్ వరకు జరుగ్గా ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో మట్టా ఆంజనేయులు థియేటర్కు వచ్చారు. హైకోర్టు ఉత్వర్వుల మేరకు సినిమా ప్రదర్శన నిలిపివేయాలని కోరి ప్రదర్శన నిలిపివేయించారు. ఆ సమయంలో థియేటర్లో ఉన్న ప్రేక్షకులుబయటకు వచ్చి రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. సినిమా ప్రదర్శన మధ్యలోనే నిలిపివేయిం చటం సరికాదంటూ మాట్లాడగా, ఉన్నతాధికారుల ఆదేశాలను తాము పాటిస్తున్నామని రెవెన్యూ అధికారులు సమాధానమిచ్చి అక్కడినుంచీ వెళ్లిపోయారు.



## ఘనంగా స్వర్ణాల పుట్టినరోజు

జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం పట్టణంలో పెద్దలు ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆధ్వర్యంలో వారి చేతుల మీదగా మైలవరం నియో జకవర్గ సమన్వయకర్త స్వర్ణాల తిరుపతి రావు పుట్టిన రోజు వేడుకలు జరుపుకో వడం నా పూర్వజన్మ సుకృతం అనుకోవాలి సామాన్యుడైన నాకు జగన్ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త గా నియమించి ఒక కార్యకర్తను ఈ విధంగా గౌరవించే పార్టీ ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది ఒక్క వైఎస్ఆర్సిపి కి మాత్రమే అన్నారు థాంక్యూ జగనన్న థాంక్యూ జోగి అన్నథాంక్యు కేశినేని నాని అన్న జై జగన్ జై జై జగన్ అని నినాదాలు చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 37 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి విజయ్ కుమార్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10,000లు చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలియజేశారు.



## మరింత మెరుగైన సేవలు అందించాలి

### ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, డైరెక్టర్ పిన్నింటి మహేష్ ఎమ్మెల్యే కొడాలి నానిని గుడివాడలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి చైర్మన్ మహేష్, ఎమ్మెల్యే నానికి గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులపై, మహేష్ తో ఎమ్మెల్యే కొడాలి నాని కొద్దిసేపు మాట్లాడారు. ప్రజా రవాణలో ఆర్టీసీ వ్యవస్థదే కీలక పాత్రని, ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలకు రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసీ నుంచి మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొడాలి నాని సూచించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాకుండా, సంస్థ అభివృద్ధికి సీఎం జగన్ అనేక చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. కీలక నిర్ణయాలతో అప్పుల్లో ఉన్న ఆర్టీసీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని కూడా ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. సీఎం జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని చైర్మన్ మహేష్ ఎమ్మెల్యేతో చెప్పారు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని కూడా చైర్మన్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ దారం ఏడుకొండలు, గుడివాడ డిపో ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సివికే రావు, మూర్తి, ఇమ్మానియేల్, కుమార్, మేరుగుమాల ఆంజనేయులు, శివప్రసాద్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంచి దిగుబడులు సాధించాలంటే అసెట్‌తోనే సాధ్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అసెట్‌తోనే లద్దె పురుగు, పూతలో పురుగు, తామర పురుగుల నుండి రక్షణ కల్గుతుందని, అసెట్‌తోనే మంచి దిగుబడులు సాధ్యం అవుతాయని మనోహర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో ఇండోలైఫ్ కంపెనీ రైతులకు గురువారం అవగాహన కల్పించారు. అపరాలు ప్రమాధ భరితంగా ఉంటే లద్దె పురుగు, మారుకామచ్చల( పూతలో) పురుగు, తామరపురుగు వంటి కీటకాల నుండి రక్షణ పొందాలంటే ఇంటోలైఫ్ వారి అసెట్ మందును వాడాలని ఇండోలైఫ్ కంపెనీ రాష్ట్ర హెడ్ మనోహర్ రెడ్డి రైతులకు అవగాహన సదస్సులో సూచించారు. అపరాల పంట అనేది రైతాంగానికి అత్యంత కీలకం అని అపరాల పంట సాగులో ప్రమాద భరితంగా ఉండే లద్దె పురుగు, మారుకామచ్చల పురుగు, తామరపురుగు వంటి ప్రమాద భరితమైన కీటకాల నుండి రక్షణ పొందాలంటే అసెట్ మందును ఎకరానికి 50 ఎం.ఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. దీనిని వాడడం ద్వారా పొలం ఆరోగ్య వంతంగా ఉంటూ పచ్చదనంగా వస్తూ ఆకుమంచి మెతకదనం వచ్చి ఆరోగ్యకరమైన పంట రైతులకు లభిస్తుందని మినపపైరు ఏపుగా ఉంటుందని, తామరపురుగుల నుండి వచ్చే అత్యంత ప్రమాధమైన బొప్పాయి తెగులు, బొబ్బర నుండి అసెట్ అనే మందు వాడడం ద్వారా పూర్తి రక్షణ పొందవచ్చాన్నారు. అనంతరం అసెట్ వాడిన మోదుమూడి గ్రామానికి చెందిన రైతులు బచ్చు వెంకట ఆంజనేయులు, బచ్చు వేణుపాణి లు మాట్లాడుతూ ఇండోలైఫ్ కంపెనీ వారి అసెట్ అనే మందును అపరాల పంటలో వాడడం జరిగిందని, పురుగు నియంత్రణతో పాటు రసం పీల్చే పురుగులు వచ్చే మడతను బాగా నియంత్రణ చేసిందని, బాగా పనిచేస్తుందని స్వయంగా పరిశీలించామన్నారు. సుమారు 15 రోజులు పైగా పురుగును నియంత్రణ చేస్తుందని మా పరిసర ప్రాంత రైతులకు కూడా ఈ అసెట్ సిఫార్సు చేసినట్లు చెప్పారు. రెండు పర్యాయాలు అసెట్ మందును వాడినట్లు, దీని వల్ల రైతులకు అదనంగా ఖర్చుకూడా తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండోలైఫ్ పలనాడు సేల్స్ అధికారి గుమ్మడి నరసింహా, కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, డి.జి.ఓ కొండవీటి సురేష్, అనుమకొండ చలపతి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గోవాడ వీర్రాజు అభ్యర్థత్వంపై వైసీపీ ఆరా

**పామర్రు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పరిశీలిస్తున్న అధిష్టానం**

**ఇప్పటికే పలువురు మేధావులు లోకల్ క్యాడర్ అభిప్రాయాలు తీసుకున్న అధిష్టానం**

**పొలిటికల్ సైన్స్ హెచ్వోడీ తో పాటు విశ్వవిద్యాలయం చీఫ్ వార్డెన్ గానే కాక కీలక బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులు**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్న వైసీపీ అందుకు తగట్టు గా గెలిచే అభ్యర్థుల కోసం వేట మొదలుపెట్టింది. ఇప్పటికే అరులిస్టులు ప్రకటించింది. మరికొందరి అభ్యర్థత్వలను నిశితంగా పరిశీలిస్తుంది. ఈ నేపథ్యంలోనే గోవాడ వీర్రాజు పేరును అధిష్టానం పరిశీలిస్తూ ఉంది. ఈ క్రమంలో ఆయన చేసిన కార్యక్రమాలు ఆయన అందించిన సేవలపై ఆరా తీస్తూ ఉంది. ఇప్పటికే గోవాడ వీర్రాజుకు సంబంధించి పలువురు కీలక వ్యక్తుల నుంచి వివరాలు సేకరించింది. మొదటి నుంచి నాయకత్వ లక్షణాలతో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన గోవాడ వీర్రాజు ఇప్పుడు ఏయూలో నిర్వహిస్తున్న బాధ్యతల మీద కూడా ఫోకస్ పెట్టింది. పొలిటికల్ సైన్స్ హెచ్. ఓ.డి గా గోవాడ వీర్రాజు బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఆయన ఉన్నతాధికారుల నమ్మకాన్ని పొందడంతో ఏయూ లో అనేక కీలకమైన బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం ఆయన పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ గానే కాకుండా, బ్యూటిఫికేషన్ అండ్ శానిటేషన్ డీన్ గా, ఏయూ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా, లా కాలేజీ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా,ఆల్ ఇండియా సోషల్ సైన్స్ కాంగ్రెస్ కన్వీనర్ గా, స్వచ్ఛతకి సేవ అభియాన్ నోడల్ ఆఫీసర్ గా, ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబుడ్స్ పర్సన్ గా సేవలందిస్తున్నారు. అంబుడ్స్ పర్సన్ అంటేనే విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది విశ్వవిద్యాలయంలో వారి అనుభవాలకు సంబంధించిన సమస్యలతో సహాయం కోసం సంప్రదించగల ఒక వ్యక్తి. ఇలా ఒకే వ్యక్తికి ఇన్ని బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తుండడంతో ఆయనను ఎన్నికల బరిలో రంగంలో దింపేందుకు అధిష్టానం యోచిస్తున్నటు వినికిడి. ఆయన ఇప్పటివరకు నిర్వహించిన బాధ్యతలు పట్ల కూడా ఆరా తీసింది. అటు విద్యార్థులతోనూ ఇటు ఏయు ఉన్నతాధికారులతోనూ మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజవకవర్గాల్లో చేస్తున్న మార్పులు, చేర్పుల్లో భాగంగా పామర్రులో కూడ మార్పు చేయాలనే నిర్ణయానికి వచ్చారని తెలిసింది. అయితే కేలే అనిల్ కాకుంటే విపక్షాల కంటే ధీటైన అభ్యర్థిని బరిలోకి దింపాలని ఇందులో భాగంగా పలువురు పేర్లను పరిశీలనలోకీ తీసుకున్న వైసీపీ వీర్రాజు వైపు మొగ్గు చూపడానికి పలు బలమైన కారణాలున్నాయంటున్నారు. సామాజికవర్గంపరంగా బలమైన నేతగా ఉండటం, విద్యావేత్తగా విస్తృతమైన పరిచయాలు కలిగి ఉండటం, మంచి నాయకత్వ లక్షణాలతో పాటు అన్ని వర్గాలతో సన్నిహిత సంబంధాలతో ఆయా వర్గాల మన్ననల పొందిన నేపథ్యంలో ఆయన పేరును పరిశీలనలోకి తీసుకున్నట్లు వైసీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అంతేగాకుండా స్థానికంగా ఉన్న పట్టు నియోజకవర్గంతో పాటుగా జిల్లా వ్యాప్తంగా కలిగి ఉన్న సన్నిహిత సంబంధాలు రాష్ట్రలో మంచి అంబేద్కర్ వాదిగ ఆయనకు ఉన్న పేరు పార్టీకి కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారని, ఆయన గతంలో ఉయ్యూరులోని ప్రతిష్టాత్మకమైన ఎజి అండ్ ఎస్ జి సిదార్థా కళశాలలో 20 ఏళ్లు లెక్చరర్ గా పని చేసిన అనుభవం ఉంది. ఈ నియోజకవర్గంలో తోట్లవల్లూరు, పమిడిమొక్కల, పామర్రు, మొవ్వ మండలాల పరిధిలోని ప్రతీ గ్రామాల్లో ఆయన వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా సరే విద్యార్థుల నుంచి మాంచి ఫాలోయింగ్ ఉన్న అధ్యాపకుడుగా గుర్తింపును సంపాదించుకున్నారు. అంతేగాకుండా ఆయన దళిత ఉద్యమాలతో పాటుగా అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పని చేసి ఎదిగిన నాయకుడుగా పేరు ఉంది. కమ్యూనిస్టులు, ముస్లిం వర్గాల్లో కూడా ఆయన మంచి విద్యావేత్తగా, ఉద్యమకారుడుగా, మేధావిగా పేరు సంపాదించుకున్నారు. ఈసమీకరణాల కారణంగానే గోవాడ వీర్రాజు అభ్యర్థిత్వాన్ని వైసీపీ అధిష్టానం పరిశీలనలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ పరిశీలించిన అధిష్టానం. గోవాడ వీర్రాజు పామర్రు నియోజకవర్గ అభ్యర్థి అయితే అందర్నీ కలుపుకు పోగలడనే భావనలో ఉందని సమాచారం. ఆయన పేరును త్వరలోనే ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# రధ సప్తమికి జిల్లెడికి సంబంధం ఏమిటి ?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తతరధసప్తమి నాడు స్నాన సమయంలో నెత్తిపై జిల్లేడు ఆకు పెట్టుకోవాలి. ఆ ఆకునే ఎందుకు పెట్టుకోవాలి. ఏ తమలపాకునో, చిక్కుడు ఆకునో ఎందుకు పెట్టుకోకూడదు అనే సందేహం వస్తుంది. దీని వెనుక ఒక కథ కూడా ఉంది. పూర్వ అగ్నిష్వాత్తులు అనే పండితులు మహానిష్ఠతో ఎన్నో యజ్ఞాలు చేశారు. ఆ యజ్ఞాలతో పరమాత్మ తృప్తి చెంది వాళ్ళని స్వర్గానికి తీసుకురండి అని దేవ విమానం పంపించారు. ఆ సమయానికి యజ్ఞత్వంలో పూర్వహుతి చేస్తున్నారు. అగ్నిష్వాత్తులు ఆ దేవ విమానం చూసిన సంబరంలో వారు ఆవు నేతితో కూడిన హోమ ద్రవ్యాన్ని కంగారుగా వేశారు. అయితే ఆ సమయంలో పెద్ద గాలి రావడంతో కొంత వేడి వేడి నెయ్యి పక్కనే ఉన్న ఒక మేకపై పడటం ఆ వేడికి మేక చర్మం ఊడిపోయి మరణించి దాని ఆత్మ వీరి కంటే ముందుగా వెళ్ళి దేవ విమానంలో కూర్చుంది. ఆ చర్మం పక్కనే ఉన్న ఒక చెట్టుపై పడింది. అప్పటి నుండి ఆ చెట్టు మూలతత్వం మారిపోయి మెత్తని ఆకులు ధరించిన జిల్లెడు చెట్టుగా మారిపోయింది. అలా జిల్లేడు ఆకు యజ్ఞత్వ సమయంలో ఆజ్యధారాలు ధరించడంతో పరమపవిత్రం అయ్యింది. జిల్లెడు ఆకును ముట్టుకుంటే మేక చర్మంలా మెత్తగా ఉంటుందందుకే. జరిగిన దానికి అగ్నిష్వాత్తులు భాదపడ్డారు. అప్పుడు ఆకాశవాణి మీరు దు:ఖించాల్సిన పనిలేదు, మీరు చేసిన యజ్ఞఫలం ఆ మేకకు కూడా దక్కి దుర్లభమైన స్వర్గ ప్రాప్తి కలిగింది. ఈ జిల్లేడు మేక చర్మ స్పర్శతో పవిత్రమై అర్క వృక్షంగా అనగా పూజింపదైనదిగా మారిందని పలికినది. ఆ మాట అగ్నిష్వాత్తులను సంతోషపరిచింది. ఆ రోజు తిథి మాఘశుద్ధ సప్తమి. అప్పటి నుండి రథసప్తమి నాడు నెత్తిపై జిల్లేడు ఆకు పెట్టుకుని సూర్య ప్రీతి కోసం స్నానం చేసే వారికి లేశ మంత్రం యజ్ఞ ఫలం లభిస్తుంది. 7 జన్మాల పాపాలు కూడా పోతున్నాయని పురాణం తెలిపింది.

**రథసప్తమి విశిష్ఠత :** ప్రత్యక్ష దైవంగా సూర్యుడిని ఆరాధిస్తాం. నిత్య దేవతారాధనలో సూర్యోపాసన, సూర్యారాధన ఎంతో ప్రాచీనమైనది. భగవంతుని కార్యాలైన సృష్టి, స్థితి, లయలలో స్థితికి ప్రధానమైనటువంటి సూర్యుడు ప్రత్యేక్షంగా పూజలు అందుకుంటున్నాడు. సూర్యుడు వర్షాన్ని ఇస్తాడు. శరీరానికి కాంతిని ఇస్తాడు. ప్రపంచాన్ని చూడగల కంటికి వెలుగునిచ్చి అన్నింటిని చూసే శక్తినిస్తాడు. ఎండ ద్వారా తడిని పోగొట్టి అక్కడ పుట్టే పలు క్రిమి కీటకాల ద్వారా వ్యాధులు రానీయకుండా రక్షిస్తాడు. సూర్యుడు ఆరోగ్య ప్రధాత, ఆర్ఘ్యం ఇస్తే చాలు అష్టైశ్వర్యాలను ప్రసాధిస్తాడు. ఉత్తరాయణ పుణ్యకాలంలో సూర్యుని గమనం దక్షిణ దిశ నుండి ఉత్తర దిశ వరకు మారే పర్వదినమే రథసప్తమి. రథసప్తమి నాటి బ్రహ్మ ముహూర్తంలో ప్రముఖ నక్షత్రాలన్నీ రథాకారంలో మారి ఉండి సూర్యరథాన్ని తలపిస్తాయని ప్రతీతి. ఈ రోజు నుండి సూర్యునికి భూమి దగ్గరవ్వడం ప్రారంభిస్తుంది. భానుడు శక్తి భూమికి పుష్కలంగా లభించడం మొదలవుతుంది. సూర్యారాధన వలన విజ్ఞానం, సద్గునం, వర్చస్సు, మనోబలం, ఆయుషు, దానం, సత్సంతానం, శారీరక బలం, కలగడమే కాక సర్వపాపాలు తొలుగుతాయి. వాత, పిత్త, క్షయ, కుష్ట వంటి వ్యాధులు సైతం విముక్తి లభిస్తుందని, వైదోక్తి రాగి ప్రమిదలో ఆవు నెయ్యితో దీపం వెలిగించి ఆ దీపాన్ని శిరస్సుపై పెట్టుకుని నీటిలో విడిచిపెట్టాలి. సూర్యగ్రహంతో సమానమైన పుణ్యాన్ని ఇచ్చేదే రథసప్తమి. రథసప్తమి రోజున వేకువ జామునే నిద్రలేచి జిల్లేడి ఆకులు, రేగి ఆకులు, ఎర్రటి అక్షింతలు తలపైన భుజాలపైన ఉంచి స్నానం చేసే ఏడు జన్మల పాపాలు తొలగి ఆరోగ్య ప్రాప్తి కలుగుతుంది. నదికి కానీ చెరువుకి కానీ వెళ్ళే అవకాశం లేకపోతే ఇంట్లోనైనా చెంబుతో నీళ్ళు పోసుకోవాలి. ఈ విధంగా చేయడం వలన సూర్యుని శక్తి మన శరీరం అంతా వ్యాపించి ఉత్సాహం నిండి శరీరానికి స్వస్థత చేకూరుతుంది. స్నాన అనంతరం జిల్లేడు, రేగు, గరిక, అక్షింతలు, చందనాలు కలిపిన నీటితో కానీ పాలతో కానీ రాగి చెంబు గుండా జలాన్ని ఆర్ఘ్యం ఇవ్వడం శ్రేష్ఠం. రథసప్తమి వ్రతం ఆచరించిన వారికి దారిద్ర్య బాధలు తొలగి ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని ఆయన అనుగ్రహాన్ని కురిపిస్తాడని నమ్మకం.